తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం

25 ఆగస్టు 2025




## మాజీ ఎంపిటిసి సభ్యురాలు మృతి

- నివాళులు అర్పించిన మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి



**తలకొండపల్లి ఆగష్టు 24 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ మాద్గుల పెంటమ్మ (75) శనివారం ఉదయం అకాల మరణం పొందారు.విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.పెంటమ్మ మరణం గ్రామానికి తీరని లోటు అని,గ్రామ అభివృద్ధి కొరకు ఎనలేని సేవలను చేశారని కొనియాడారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు.దహన సంస్కారాల నిమిత్తం ఉప్పలచారిటేబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణ సహాయంగా రూ,8 వేలు అందించారు.అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి రూ,2500 లు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, డేవిడ్,మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, తడిసిన భూపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ ఇమ్రాన్, మాజీ సర్పంచులు చంద్రయ్య, బాల మైసయ్య, మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను, శ్రీరామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి బోదాసు జంగయ్య, రాఘవేందర్, మల్లయ్య, యాదయ్య, రామచంద్రయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, జంగయ్య పాల్గొన్నారు.



## చిన్ననాటి మిత్రులు ఏకమైన వేళ

**షాబాద్, ఆగస్టు 24(జనం సాక్షి):** పదో తరగతిలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు అందరూ28 ఏండ్ల తరువాత ఒకచోట ఏకమై సందడి చేశారు. 1996-1997 పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబాద్ లో చదువుకున్న విద్యార్థులదరూ ఆదివారం ఒక గార్డెన్లో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువుల వల్లనే నేడు ఈ స్థాయిలో ఉన్నామని గురువులను ఎప్పుడూ మరువలేము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏగూరి మల్లికార్జున్, గోవర్ధన్ రెడ్డి, రాపోలు నర్సింలు, మిద్దెల కరుణాకర్, కమ్మరి మధుసూదన్, తమ్మలి నరేందర్, నవీన్ గౌడ్, వెంకటేష్ యాదవ్, చారి, పవన్, మహేందర్ రెడ్డి, జగన్ చారి, సంతోష్ కుమార్, ఆరే రాజు, మహేందర్ గౌడ్ తమ్మలి రమేష్ పాల్గొన్నారు.

## నీటి సౌకర్యార్థం బోరు వేయటం అభినందనియం

- కొనసాగుతున్న హిందూ ఉత్సవ కేంద్ర సమితి అభివృద్ధి పనులు
- ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు అగస్టు 24(జనంసాక్షి) :** హిందూ ఉత్సవ కేంద్ర సమితి స్థలంలో మంచి నీటి సౌకర్యార్థం బోర్ ను ప్రారంభించడం ఎంతో సంతోషకరమని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హిందూ ఉత్సవ కేంద్ర సమితి స్థలంలో భవన నిర్మాణంలో భాగంగా మంచి నీటి బోరును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షులు సుశీల్ కుమార్ గౌడ్ (రాజు గౌడ్) అధ్యక్షులు స్వప్న పరిమల్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు కోశాధికారి రొంపల్లి సంతోష్,అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ స్థానిక అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ,నాయకులు ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కిరణ్ పటేల్, బంటు వేణు, బంటు మల్లప్ప, భరత్ రెడ్డి, రాము, సురేష్ నాయక్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు గూలి పరమేశ్వర్,కోటం ప్రసాద్, సహాయ కార్యదర్శులు పడిమతి వెంకటేష్ (మిర్చి)రజక నర్సింహా, లోకేష్, శ్రీకాంత్ రెడ్డి, దివిటి ఎల్లప్ప, వడ్డే శ్రీనివాస్, దావులయ్య, మీడియా ఇంచార్జ్ కుమార్ (కుర్మయ్య) వాల్మీకి,ఎస్ గోపాల్ తదితరులు ఉన్నారు.




# పడకేసిన పారిశుద్ధ్యం

## రంగారెడ్డి జిల్లాలో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

- ప్రజలు మంచానికి పరిమితం
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న రోగుల రద్దీ
- గ్రామాల్లో ఫీవర్ సర్వే ప్రారంభం



**రంగారెడ్డి, అగస్టు 22(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, పారిశుధ్యం పడకేయడంతో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు పెరిగిపోతున్నాయి. దోమల విజృంభణ, కలుషిత తాగునీరు, చెత్తాచెదారం, నీటి నిల్వలు, పిచ్చిమొక్కల వల్ల ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలతో ఆస్పత్రులకు వెళ్తున్నారు. ప్రభుత్వం నుంచి పారిశుధ్య పనులకు నిధులు రాకపోవడం, తాగునీటి పైపులైన్ల లీకేజీలను సరిచేయకపోవడం ఈ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోంది. ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, శంషాబాద్, రాజేంద్రనగర్, యాచారం వంటి ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి మారడంతో అక్కడ వైద్య సేవలు అందడం లేదు. దీంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. అక్కడి నిర్వాహకులు జ్వరం, మలేరియా, డెంగీ పరీక్షల కోసం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అవసరం లేకుండా రోగులను వారాల తరబడి అడ్మిట్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. దీంతో పేదలు ఫీజులు చెల్లించలేక మంచానికే పరిమితమవుతున్నారు. జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ నేటి నుంచి జిల్లాలో ఫీవర్ సర్వే చేపట్టనుంది. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో వారం రోజులపాటు ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వర బాధితుల వివరాలు సేకరించనున్నారు. ఈ సర్వే ఆధారంగా గుర్తించిన రోగులకు ప్రత్యేక వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.



## నూతన కురుమ సంఘం ఏర్పాటు

- పాల్గొన్న మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య

**శంకర్ పల్లి ఆగస్టు 24 (జనం సాక్షి) :** మండలంలోని గోపులారం గ్రామంలో ఆదివారం నూతన కురుమ సంఘం కార్యవర్గం ఏర్పాట యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్ పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షులు మోత్కుపల్లి అశోక్ పాల్గొన్నారు. గోపులారం కురుమ సంఘం అధ్యక్షులుగా బొమ్మ రామచందర్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా కుంటి సురేష్ ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా రాములు, కోశాధికారిగా చీర విట్టల్, జనరల్ సెక్రెటరీగా బొమ్మే ముత్యాలు ఎన్నికయ్యారు. సందర్భంగా మండల అధ్యక్షులు బండమీది వెంకటయ్య మాట్లాడు తూ నూతనంగా ఎన్నికైన కురుమ సంఘం కురుమల అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు భయానంద్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సియయం రేవంత్ రెడ్డి ఓ యూ పర్యటనకు రావాలి

## సమస్యలన్నీ తీర్చాలి



**ఓయూ ఆగస్టు 24 ( జనం సాక్షి):** ఓయూ కి రేపు సీఎం రేవంత్ రెడ్డి రాకను స్వాగతిస్తున్నానని .మాల స్టూడెం ట్ జేఏసీ మాదాసు రాహుల్ రావు అన్నారు.ఆయన ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రావడాని స్వాగతిస్తున్నాం. అన్నారు. సీఎం మీరు ఓ యూ కి రావాల్సిందే ఓయూ అభివృద్ధి చెందాల్సిందే ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రాథమిక విద్య ఉన్నత విద్య అన్ని విద్యలను ప్రైవేట్ పరం చేస్తూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని మరియు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ బడుగు బలహీన దళిత సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వాలు చేస్తున్నా యి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలలో చదివే విద్యా ర్థులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక వర్గాలకు సంబంధించిన విద్యార్థులే కనుక మీరు తప్పకుండా ఓయుకు రావాల్సిందే. ఉస్మానియా యూనివర్సిటీ కి సంబంధించి అలాగే తెలంగాణ రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీల సంబంధించి అభివృద్ధి కార్యక్ర మాలు ప్రకటించి ప్రత్యేకంగా ఓయు కు 1000 కోట్ల బడ్జెట్ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. ఓయూలోని విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి అలాగే తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని అన్నారు.అలాగే విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్లను పెంచాలి అలాగే రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్డీ స్కాలర్స్ కి నెలకు 20వేల ఫెలోషిప్ తో పాటు ఒక ల్యాప్టాప్ ను అందించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఉస్మానియా యూనివర్సిటీలో ఇంతకుముందు ఏ హాస్టల్ కు సంబంధించిన మెస్సు ఆ హాస్టల్లోనే ఉండేది కానీ కరోనా తర్వాత మెస్సులు బంద్ చేయడం ద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అందుకని వెంటనే మూసివేసిన హాస్టల్ లను పునరుద్ధరించి ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన జీతాలు సమయానికి వారికి చెల్లించడం లేదు కావున ఈ సమస్య పైన కూడా దృష్టి సారించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.అలాగే మీరు అనాలోచితంగా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్ల ఎస్సీ వర్గీకరణ అంశం మాల విద్యార్థులు మరియు మాల సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుంది. ఈ వర్గీకరణ మరియు రోస్టర్ పాయింట్లలో జరిగిన అన్యాయం వల్ల ఐదో తరగతి నుంచి మొదలుపెడితే ఇంటర్ డిగ్రీ పీజీ పీహెచ్డీ అడ్మిషన్ల వరకు మరియు ఉద్యోగాల్లో,ఉద్యోగ ప్రమోషన్లలో మాల మరియు మాల 25 అనుబంధ కులాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. అని వాపోయారు. ఈ అనాలోచిత ఏకపక్ష నిర్ణయం వల్ల మాల మరియు మాల అనుబంధం 25 కులాల సంబంధించి ఉన్నత విద్య ఉద్యోగ ప్రమోషన్లు అవకాశాలు లేకుండా చేసి మాల సామాజిక వర్గాన్ని అంతం చేసేలా ఉన్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని పునః పరిశీలన చేసి ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఎస్సీ వర్గీకరణ అంశంపై మాల సామాజిక వర్గానికి నష్టాన్ని పూడ్చే విధంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ 18 శాతం పెంచి మాల, మాల అనుబంధ 25 కులాలకు 8 శాతం రిజర్వేషన్లు పెంచాలని అలాగే 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం.అన్నారు మీరు చారిత్రాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి రావడానికి ఆహ్వానిస్తూనే మిగతా ప్రభుత్వం ముఖ్యమంత్రుల కాకుండా ఉస్మానియా యూనివర్సిటీలోని విద్యార్థులతో విద్యార్థుల సమస్యల పైన మాట్లాడి యూనివర్సిటీ అభివృద్ధికి మరియు ప్రపంచ స్థాయి పరిశోధనలు జరిగే విధంగా కావలసిన చర్యలను తక్షణమే తీసుకొని రేపు వాటిపై ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాల విద్యార్థులు మాల సామాజిక వర్గ సమస్యల పైన ఖచ్చితమైన హామీలు ప్రకటన చేసి తెలంగాణ ఉద్యమంలో మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమాలలో ముందుండి నడిపిన వారిలో మాల సామాజిక వర్గం వారు ఉన్నారు. వారిని గుర్తించి వెంటనే మీ ప్రభుత్వంలో తెలంగాణ మాల విద్యార్థి నాయకులకు సముచిత స్థానం కల్పించాలని దానిపై రేపు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో మాల స్టూడెంట్స్ జేఏసీ ఓయూ ప్రెసిడెంట్ దాసరి రవి, సతీష్, రాజ్ కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయాలి




**ఆగస్టు 24 (జనంసాక్షి)** ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యద ర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాట్లాడుతూ...శ్రీ చైతన్య పాఠ శాలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతుందని టీవీ, పేపర్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తు న్నారని అన్నారు. ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యాసం స్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకో వడంలేదని అన్నారు. చేవెళ్ల శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటు వంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు మూత్రశాలలు లేవని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ సెల్లార్లో తరగతులు నిర్వహిస్తున్నారని వెంటనే డిఈఓ, ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్పొరేట్ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య పాఠశాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజ న్ నాయకులు మాల చందు, రిషికిరణ్, అల్తాఫ్, జుబేర్, కైఫ్, శివ కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ భవన్‌కు మహార్దశ

## పూర్తి స్థాయి అభివృద్ధికి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ



**ఉప్పల్ ఆగస్టు 24 ( జనం సాక్షి)** : ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందు ముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాప రమేశ్వర్ రెడ్డి ,ముదిరాజ్ భవ నాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల ,ఏఈ రాజ్ కుమార్,మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాల రాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్ ,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19, 20 రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**ఆగస్టు 24 (జనంసాక్షి)** సెప్టెంబర్ 19, 20 మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. వచ్చేనెల 19,20 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాలలో జరగనున్న మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన మున్సిపల్ కమిటీ ఎన్నుకున్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మున్సిపల్ కమిటీ అధ్యక్షులుగా గంగారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా చాకలి నరేష్, కోశాధికారిగా సిద్ధమ్మ, ఉపాధ్యక్షులుగా దస్తగిరి, భాస్కర్, నరసింహులు, సహాయ కార్యదర్శులుగా జనార్ధన్, అఫ్జల్, మహేందర్, కిష్టయ్య కమిటీ సభ్యులుగా మాణిక్యం, మల్లమ్మ, జంగమ్మ, అడివమ్మ, శివయ్య, శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు. చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ఎర్రజెండా ముందుంటుందని ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగాఉంటుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

## పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్ ఆగస్టు 24 ( జనం సాక్షి):** మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి మేడ్చల్ కు వెళ్లారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్ ,మేడ్చల్, కూకట్పల్లి ,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్ ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.



# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 వేల మట్టి వినాయకుల పంపిణీ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధిలో నెలకొని ఉన్న హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులకు మట్టి విగ్రహాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరూ వినాయక మహా పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేలా తమ వంతు సహకారాన్ని అందించడంతోపాటు పర్యావరణానికి మేలు చేసేలా మట్టి వినాయకులను పూజించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మట్టి వినాయకులను ప్రజలకు అందజేస్తుంటామని, ఈ ఏడాది కూడా దాదాపు 6 వేల మట్టి వినాయకులను చందానగర్ పరిసర ప్రాంతాలలోని భక్తులకు ఉచితంగా పంపిణీ చేయనున్నామని, ఇందులో భాగంగానే ఆదివారం నుండి స్థానికులకు మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇట్టి మట్టి వినాయక ప్రతిమలను బుధవారం ఉదయం వరకు అందచేయనున్నట్లు చైర్మన్ కొండ విజయకుమార్ తెలిపారు. కాగా ఈ సంవత్సరం నుండి మట్టి విగ్రహాలతోపాటు వ్రత కల్పం పుస్తకాలనుసైతం అందచేయనున్నట్లు కొండా విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గెజిట్ రావడం హర్షనీయం...




**దోమ ఆగస్ట్ 24 (జనంసాక్షి):** తాము చదువుకున్న సమయంలో ఉపాధ్యాయులుగా బోధించిన జాక వెంకటేశం, మహేందర బహుదూర్కు ఉన్నతాధికారులు జీవీచ్ఎంగా పదోన్నతులు కల్పించడం హర్షనీయమని అయినాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, గోపాల్, కృష్ణ అన్నారు. ఆదివారం పరిగి పట్టణం కేంద్రంలో జీవీచ్ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో తమ గురువులు నాణ్యమైన విద్యను అందించడంతోనే తాము వివిధ ఉద్యోగాలు, వివిధ వృత్తులలో విధులు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తమ ఉపాధ్యాయులు ఆయుఆరోగ్యాలతో ప్రశాంతమైన జీవితం కొనసాగించేలా భగవంతున్ని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## చిత్తరయ్య కాలనీలో టూల్ రూంను ప్రారంభించిన

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్ట్ 24(జనంసాక్షి):** మల్కాజిగిరి నియోజకవర్గంలోని చిత్తరయ్య కాలనీలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన టూల్ రూం ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణరావు, మల్లుబాల, గౌడ్ భిక్షపతి, రెడ్డి నరప్ప, మూర్తి సత్యనారాయణ, డాక్టర్ పట్టాభి, గౌడ్ శ్రీనివాస్, గౌడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డికి జోహార్ జోహార్

- సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి గా మచ్చలేని మహా నాయకుడు
- మద్దూం భవన్‌లో సూరవరం సుధాకర్ రెడ్డి కి నివాళులలు



**మోమిన్ పేట ఆగస్టు 24(జనంసాక్షి):** ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందడం తీవ్ర బాధాకరం అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మద్దుమ్ భవన్ లో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు , సామాజిక న్యాయం కోసం ఒక దృఢమైన పోరాట యోధుడు ఆయన అని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి తన జీవితాన్ని సురవరం అంకితం చేశార న్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబు వేమారెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఊరేగింపు రథం పంపిణీ

- బూడిద రాంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24(జనంసాక్షి):**బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పోచారం,శేరిగుడా,ఇబ్రహీంపట్నం ,దండుమైలారం గ్రామాలలోని ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథాలను ఉప్పరిగుడా మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగింది . సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని దేవాలయాలకు సేవ చేసే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఇంకా నియోజకవర్గంలోని దేవాలయాలలో ప్రచార రథం అవసరం ఉంటే బిఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అవసరం ఉన్నవారు తనను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి ,భగీరథ సాగర్, సామల శ్రీనివాస రెడ్డి,గోరిగే రమేష్,మంగ ఐలేష్ ,శేఖర్,దండే నరసింహ, బోసుపల్లి చంద్రశేఖర్ ,పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్న పూర్వ విద్యార్థులు



**మల్కాజిగిరి,ఆగస్టు 24 (జనంసాక్షి):** మల్కాజిగిరి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఎవరెవరు ఏ వృత్తిలో స్థిరపడ్డారో అడిగి తెలుసుకుని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికీ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులు ఇప్పుడు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఎక్కడ చదువుతున్నామన్నది కాదు ఎంత శ్రద్ధతో చదువుతున్నాం అనేది ముఖ్యమని వారు తెలిపారు. చదువుని ఇష్టపడి చదివిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, హనుమయ్య, హేమలత, షీలా, రాములు, సావిత్రి పూర్వ విద్యార్థులు జోసెఫ్ ,ప్రదీప్, సంతోష్ ,రాజ్ కుమార్, బాలయ్య, సందీప్, ప్రవీణ్ ,సుబ్బు ,బాబు పాల్గొన్నారు.

# మృత్యురాలు కుటుంబానికి మాజీ సర్పంచ్‌ఆర్థిక సాయం

- జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మొహమ్మద్ నూరుద్దీన్



**మోమిన్ పేట ఆగస్టు 24( జనంసాక్షి):** మండల పరిధిలోని జంషీద్ పూర్ గ్రామంలో పెద్ద గొల్ల నర్సమ్మ 50 ఈరోజు ఆదివారము ఉదయం ఆకస్మిక మృతి చెందినది..ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి అంత్యక్రియలకు 5వేల రూపాయలు మృతురాలు కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు మాజీ ఉప సర్పంచ్ గొల్ల చంద్రయ్య 2 వేల రూపాయలు గ్రామస్తులతో కలిసి మృతురాలు కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు వారి అంతక్రియల్లో మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ నసీరోద్దీన్ జంషీద్ పూర్ గ్రామ స్థానిక నాయకులు మాజీ ఉప సర్పంచ్ గొల్ల ప్రభు గొల్ల సుభాష్, , గొల్ల పాండు, గొల్ల దత్తు గొల్ల రమేష్, గొల్ల ప్రవీన్, గొల్ల లాలు, గొల్ల కిష్టయ్య ,పెద్ద గొల్ల నరేష్ వందల సంఖ్యలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాలు లో భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యం లో 18-07-2025వ తేదీన నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిర పరీక్షలకు వృద్ధులకు చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, నెక్ బెల్టులు, నడుము బెల్టులు, నీ క్యాప్స్ మొదలగు ఉచిత పరికరాలను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో ఇలాంటి అనేక సేవా కార్యక్రమాల నిర్వహిస్తుందని, భారత ప్రభుత్వం అలీయావర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ హియరింగ్ డిజేబిలిటీస్ సంస్థవారు హయత్ నగర్ డివిజన్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారు పేర్కొన్నారు. గతం లో ఉచిత కళ్లద్దాలు, దాదాపు 5. 00 లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలను 80 మంది వృద్ధులకు పంపిణీ చేశారని వారు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందజేస్తున్న డాక్టర్ శ్రీదేవి కి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్, సంక్షేమ సంఘం, మహిళా సంఘం, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులుసిపిఐ నాయకుల

**రాజేంద్రనగర్,ఆగస్టు24(జనంసాక్షి):** సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి నల్లగొండ మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, కె. రామస్వామి, పుస్తకాల నర్సింగ్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి, పల్నాటి యాదయ్య, మండల కార్యదర్శి నర్రగిరి ,మండల నాయకులు పానుగంటి వెంకటేష్ కార్యకర్తలు ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.